సుందిళ్ల బ్యారేజిని సందర్శించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి | 1

నారద వర్తమాన సమాచారం

సుందిళ్ల బ్యారేజిని సందర్శించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

తెలంగాణ

పెద్దపల్లి జిల్లా

: జూన్ 07
పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని సుందిళ్ళ బ్యారేజిని శుక్రవారం రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సందర్శించారు.

ఈ క్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, మండల కాంగ్రెస్ నేతలు కలిసి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ డ్యాం సేఫ్టీ నిపుణులు,ఎన్ డి ఎస్ ఏ , సూచనల మేరకు జరుగు తున్న మరమ్మత్తు, వరద ముప్పు నివారణ పనులను పర్యవీక్షించారు.

బ్యారేజి పిల్లర్ల రక్షణ కొరకు పనులు వేగవంతంగా జరు గుతున్నాయని నిపుణులు తెలియజేశారు. ఈ క్రమం లో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బ్యారేజీలు కుంగిపోయా యని ఆరోపించారు.

అలాగే నిపుణులు సూచన ల మేరకు బ్యారేజీల పను లు యుద్ధ ప్రాతిపదికన జరుపడానికి సూచనలు చేసినట్టు తెలిపారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తమ్మిడిహట్టి ప్రాజెక్ట్ ను ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.